ఎం.ఏ., తెలుగు, ప్రథమ సంవత్సరం
సెమిస్టర్ - 1, పేపర్ - 3
**అలంకార శాస్త్రం**

● సంపాదకులు : **డా.ఎస్.రఘు**

పాఠ్యభాగ రచయితలు


● **ఆచార్య కాత్యాయని విద్మహే**
పూర్వాధ్యక్షులు, తెలుగుశాఖ
కాకతీయ విశ్వవిద్యాలయం
(యూనిట్ : III - 1, యూనిట్ - IV)

● **ఆచార్య మసన చెన్నప్ప**
పూర్వాధ్యక్షులు, తెలుగుశాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం
(యూనిట్ : II - 2, 3, 5)

● **ఆచార్య వెలుదండ నిత్యానందరావు**
పూర్వాధ్యక్షులు, తెలుగుశాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం
(యూనిట్ : V - 1, 2, 4)

● **డా. దాశరథుల నర్సయ్య**
విశ్రాంత అధ్యాపకులు, హైదారాబాద్
(యూనిట్ : II - 4)

● **డా. జె.భారతి**
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ
వివేకానంద ప్ర.డి.కళాశాల, హైదరాబాద్
(యూనిట్ : III - 2, 3, 4, 5)

● **డా.ఎస్.రఘు**
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం
(యూనిట్ : I - 1, 3, 4, 5)

● **డా. లక్ష్మణ చక్రవర్తి**
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ
తెలంగాణ విశ్వవిద్యాలయం
(యూనిట్ : II - 1)

● **డా. అట్టెం దత్తయ్య**
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ
ఎస్.వి కళాశాల, ఢిల్లీ విశ్వవిద్యాలయం
(యూనిట్ : V - 3, 5)

● **డా. తిరునగరి శ్రీనివాస్**
కవి, విమర్శకుడు
ఆలేర్, యాదాద్రి భువనగిరి జిల్లా
(యూనిట్ : I - 2)


Scanned with OKEN Scanner

# భట్టుమూర్తి

తెలుగు అలంకారిక త్రయంలో చివరివాడు భట్టుమూర్తి. మొదటి ఇద్దరు విన్నకోటపెద్దన, అనంతామాత్యుడు. భట్టుమూర్తి రాసిన అలంకారశాస్త్రం పేరు 'కావ్యాలంకారసంగ్రహం'. ఈ గ్రంథం గొబ్బూరి నరసరాజును లక్ష్యంగా చేసుకొని రాయడం వల్ల 'నరసభూపాలీయము' అనే పేరుతో ప్రసిద్ధికెక్కింది. దీనితో పాటు భట్టుమూర్తి 'వసుచరిత్ర'మనే శ్లేషప్రబంధాన్ని, 'హరిశ్చందనలోపాఖ్యాన'మనే ద్వర్థికావ్యాన్ని కూడా రాసాడు. కాని నరసభూపాలీయంలో 'మూర్తికవి' అని, మిగిలా రెండింటిలో 'రామరాజభూషణుడు' అని చెప్పుకోవడంతో 'మూర్తి', 'రామరాజభూషణుడు' ఇరువురు వేరువేరని కొందరు అభిప్రాయపడ్డారు. అట్లాగే భట్టుమూర్తి తండ్రి వెంకటరాయ భూషణుడనియు, రామరాజ భూషణుని తండ్రి సూరపరాజనియు తెలియటం వల్ల, ఆశ్వాసాంత గద్యలు విభిన్నంగా ఉండుట వల్ల కావ్యాలంకార సంగ్రహ శైలికీ, తక్కిన ప్రబంధాల శైలికీ చాలా భేదముండుట చేత వీరిరువురును వేరు వేరు వ్యక్తులగుదురని కొందరి వాదం.

ఈ అభిప్రాయాలను శ్రీ వజ్ఝల చినసీతారామస్వామి 'హరిశ్చంద్రనలోపాఖ్యాన విమర్శనము', 'వసుచరిత్ర విమర్శనము'ల పీఠికలలో, కందుకూరి వీరేశలింగం పంతులు 'ఆంధ్రకవుల చరిత్ర'లో ఖండించి ఇద్దరు ఒక్కరే అని తేల్చి చెప్పారు.

రామరాజభూషణుడు రామరాయల, తిరుమలరాయల ఆశ్రయం లభించక ముందు వారి మేనల్లుడు ఓబయ నరసరాజును ఆశ్రయించి, తన 'కావ్యాలంకార సంగ్రహం' అతనికి అంకితమిచ్చాడు. తర్వాత రామరాయల ఆశ్రయంలో ఆ నరసరాజు మూలంగానే చోటు సంపాదించి అతని అభిమానానికి పాత్రుడయ్యాడు. ఆ అనుగ్రహమే ఇతనికి 'రామరాజభూషణ' బిరుదును లభింపచేసింది. మరో సందర్భంలో పొందిన బిరుదు 'సంగీతకళా రహస్యనిధి'.

భట్టుమూర్తి అల్లసాని పెద్దన్న శిష్యుడు. ఈ విషయం 'ఆంధ్రకౌముది' కర్త లక్ష్మీనరసింహాచార్యులు "ముప్రత్యయాభావస్య అల్లసాని పెద్దనార్యశిష్యేణ భట్టుమూర్తికవి నా విరచితే వసుచరిత్రే..." నుడివిన ఈ పాదం వల్ల విశ్వసనీయమైంది.

వీటన్నిటి ఆధారాలతో ఈ కవి క్రీ.శ. 1510 - 1580 మధ్య జీవించి ఉండవచ్చునని నిర్ధారించారు. భట్టుమూర్తి గొప్ప ప్రజ్ఞావంతుడు, పాండితీమూర్తి. అతని పాండిత్యాన్ని, ప్రజ్ఞను గురించి తన తొలి గ్రంథమైన నరసభూపాలీయంలోనే పేర్కొన్నాడు.



Scanned with OKEN Scanner